ఓం శ్రీసాయిరాం

# శ్రీ సత్యసాయి సేవాసంస్థలు

## మెదక్ జిల్లా - ఆంధ్రప్రదేశ్

# ‘సంభవామి యుగే యుగే’

(సంగీత నృత్య రూపకం)


రచన, దర్శకత్వం :

**యమ్. యస్. ప్రకాశరావు**

నృత్య దర్శకత్వం :

**చంద్రశేఖర్**


ప్రదర్శకులు :

**శ్రీ సత్యసాయి బాలవికాస్ బాలలు**

# సంభవామి యుగే యుగే

## (సంగీత నృత్య నాటకం)

పాత్రలు

| | | |
|---|---|---|
| శ్రీహరి | ... | |
| దేవతలు | ... | 4 |
| శివుడు | ... | |
| పార్వతి | ... | |
| షిరిడిసాయి | ... | |
| భక్తులు | ... | 4 |
| శారదాదేవి | ... | |
| కొండమరాజు | ... | |
| వెంకావధూత | ... | |
| సుబ్బరాజు | ... | |
| బాల ఈశ్వరమ్మ | ... | |
| గృహిణి ఈశ్వరమ్మ | ... | |
| కరణం సుబ్బమ్మ | ... | |
| ముత్తైదువులు | ... | 4 |
| సత్యసాయి | ... | 8 సం॥ |
| సత్యసాయి | ... | 13 సం॥ |
| స్నేహితులు | ... | 1 |
| నర్తకీమణులు | ... | 50 |

# సంభవామి యుగే యుగే

**(సంగీత నృత్య రూపకం)**

**రచన : M.S. ప్రకాశరావు**

(కైలాసంలో శివపార్వతులు, నర్తకీమణులు నృత్యం చేస్తూ ఉండగా శ్రీహరి, దేవతలు ప్రవేశిస్తారు.)

| | | | |
|---|---|---|---|
| శ్రీహరి, | పల్లవి | : | భస్మవిభూషిత బాలశశిధరా పాహిమాం శంకరా |
| దేవతలు | | | త్రిపురహరా హర గంగాధారీ శ్రీరజితాచలమందిరా ॥భస్మ॥ |
| | చ. 1 | : | ఫణిమాలాధర విభూతిసుందర శివశివశంభోశంకరా |
| | | | కాలకూటధర కరుణాసాగర కమలనయన శివసుందరా ॥భస్మ॥ |
| | చ. 2 | : | శక్తిసహిత శివ తాండవ ప్రియకర ధిం ధిం ధిం నటశేఖరా |
| | | | అభయకరాంబుజ జగదోద్ధారా పాహిపాహి జగదీశ్వరా ॥భస్మ॥ |
| శివుడు | | : | కైలాసం వచ్చినావు కారణమేమి? |
| | | | పుడమిపైన కల్లోలము జరిగినదాఏమి? |
| | | | శ్రీనాథా! చెప్పవయ్య వచ్చిన పని ఏమి? |
| | | | సకల భువన వందనా వగచిన ఫలమేమి? |
| శ్రీహరి | | : | సత్యధర్మ ప్రేమలు సాగరాన కలిసెను |
| దేవతలు | | | శాంతీ, సౌఖ్యం భువిపై సమసిపోయెను |
| | | | భువిని జనులు బలహీనులు సంహరింపజాలను |
| | | | పరమేశా! సంస్కరింపవలెను ప్రేమతోడను |
| | | | ప్రేమకు ప్రతిరూపాలు శివపార్వతులు |
| | | | అవతరించి అవని జనులనాదుకొమ్ము ఈశ్వరా! |
| శివుడు | | : | శ్రీహరీ! వినుమయ్యా సాయిగ నేనవతరింతు |
| | | | ప్రేమమూర్తిగా తదుపరి అవతరింతునయ్యా |
| | | | శక్తితోడ కలిసి నేను సత్యసాయిగా |
| | | | ప్రేమసాయిగా శక్తి రూపుదాల్చు కనవయ్యా |
| | | | ప్రేమ వెల్లువై పొంగి జగమంతా నిండునయ్య |
| | | | సాయిత్రయి సనాతన ధర్మము ఇల నిలుపునయ్య |

Cont...2

శ్రీహరి : ధన్యులమయ్యా మేము పరమేశ్వరా!
దేవతలు ప్రార్థించిన వెనువెంటనే వరమిచ్చితివీశ్వరా?

(షిరిడిసాయి అవతరణను తలపించే సంగీతం, షిరిడిసాయి నాధుని ప్రవేశం.
అన్ని మతాల భక్తులు, గాలి శారదాదేవి సేవిస్తూ ఉంటారు)

నర్తకీమణులు పల్లవి : అవతరించినాడు శివుడు షిరిడిసాయిగా
భిక్ష స్వీకరించి జనుల పాపము హరియించగా
మతభేదం కూలద్రోసి శాంతిని నెలకొల్పగా
ప్రాణమునకు ప్రాణమిచ్చి భక్తుని కాపాడగా ॥అవతరించి॥

చ. 1 : నా సమాధి నుండి నేను పలికెద ఇక వినుడు
సూర్యచంద్రులున్న వరకు ఈ వింతనుకనుడు
నను నమ్మిన వారినెపుడు వీడను నేను
సాయి అనగ తల్లి, తండ్రి ఈ నిజమును నమ్ముడు ॥నా సమాధి॥

శారదాదేవి చ. 2 : అంత మాట అనకయ్యా నీవు లేక ఉండలేము
నీ పాదములాన స్వామి నిన్ను విడచి బ్రతుకలేము

షిరిడిసాయి : గోరీ! నా చిట్టితల్లి ఈ దేహము కాను
సకల భువనముల నిండిన స్వామిని నేను
ఎనిమిది వర్షముల పిదప ఆంధ్రభూమిలో
అవతరింతు తిరిగి నేను తెలుసుకొనుమ తల్లీ.
(శివాలయ ప్రాంగణం శ్రీ సుబ్బరాజుగారు ప్రార్థిస్తూ ఉంటారు)

నర్తకీమణులు : మీసరగండ వంశపావనుడు సుబ్బరాజుగారు
పంచాక్షరిని నిరతము మదిలో స్మరణచేసినాడు
ఇహమూ, పరమూ ఆ శివుడేనని మనసున తలిచాడు
పరమేశ్వరుని పరమ భక్తితో అనిశము కొలిచాడు

సుబ్బరాజు : ఓం నమ: శివాయ ఓం నమ:శివాయ ఓం నమశ్శివాయ
పరమశివా! నిను అనిశము కొలిచితి కరుణ జూపవయ్యా
సంతతి లేక అలమటించు మా ఆర్తి దీర్చవయ్యా
ఓం నమ:శివాయ ఓం నమ:శివాయ ఓం నమ:శివాయ
(పరమేశ్వరుడి సాక్షాత్కరించిన సంగీతంతో)

Cont...3

శివుడు : నీ ప్రార్థన నేనాలకించితిని పరితాపము విడుము
కరణామయిగా ఖ్యాతి గాంచునొక పుత్రిక నిచ్చెదను.
శక్తీ, శివుడు కలిసిన రూపం సత్యసాయి వినుము.
నీ తనయే ఆ ప్రేమమూర్తికి మాతృమూర్తి యగును

సుబ్బరాజు : ధన్యుడనైతిని పరమశివా. నా భాగ్యము పండెను పరమశివా.
ఈశ్వరాలయము నిర్మించెద నీ దివ్య వరమునకు అంజలిగా

ముత్తైదువులు :

పల్లవి : పలుకు పలుకునా తేనెలొలుకు మా అమ్మ ఈశ్వరమ్మా
పరమేశ్వరుని దివ్యవరముగా పుట్టినావు. తల్లీ!

చ. 1 : చిరునగవే నీకలంకారము దైవభక్తి నీ భూషణము
కలలోనైనా కల్లలెరుగని సత్యవాక్కు మణిమకుటము
దీనుల వెతలకు కరగిపోవు కరుణాంతరంగమే కౌస్తుభము
ఎంత భాగ్యమో చిన్నారిని మా ఇంటికి నీవే దీపము ॥పలుకువా॥

(కొండమరాజు, వెంకావధూత ప్రవేశం)

వెంకావధూత : కొండమరాజూ! నీ ఇంటను శివుడవతరించునయ్యా
ధన్యత చెందును వినుమయ్యా రత్నాకర వంశము నిజమయ్యా
ఈ కలియుగమున ధరణిపైన ఇక ప్రేమరాజ్యమే వరలును
నీ మనుమడే భువి దేవదేవునిగ పూజలందుకొనును. ॥కొండమ॥

కొండమరాజు : మహాప్రసాదము అవధూతా! నా నమస్సుమాంజలి కొనుమా
నీ దీవెనతో భవిష్యవాణి నిజమని తోచు సుమా

(శుభపరిణామం సూచించే సంగీతం, సుబ్బరాజు, భార్య, ఈశ్వరమ్మ ప్రవేశం.
అందరు, కొండమరాజుకు నమస్కరిస్తారు)

సుబ్బరాజు : అందుకొనుము వందనాలు ఓ మహానుభావా
నిరతరామ గానతేజ కొండమరాజా!
శివుని కృపను కలిగెను మా తనయ ఈశ్వరమ్మ
మీ ఇంటి మహలక్ష్మిగ స్వీకరించవయ్యా

Cont...4

కొండమరాజు : పరమశివుని వరపుత్రిక కోడలగుట భాగ్యము
పూర్వజన్మ పుణ్యమో వెంకావధూత దీవెనలో
రావమ్మా! మా ఇంటికి నా బిడ్డవుతల్లీ
రత్నాకర వంశమునకు కులదీపకునిమ్మా
(మంగళవాయిద్యాలు)

ముత్తైదువులు : అష్టమగర్భము దాల్చె వినరో అమ్మఈశ్వరమ్మ
మంగళవాద్యము లింట మ్రోగెను ఆశ్చర్యము ఇది కనరమ్మా
నింగిని మెరయుచు నీల గోళము భువికి జారెనమ్మా
ఈశ్వరమ్మ గర్భాలయమ్ములో వచ్చి చేరెనమ్మా ॥అష్టమ॥
(సత్యసాయి జననాన్ని సూచించే సంగీతం)

ఈశ్వరమ్మ సుబ్బమ్మ

పల్లవి : వినరమ్మా ఈ బిడ్డడు మహిమాన్వితుడు
మధురముగా హరినామము పాడునెపుడు ఇతడు?
భక్తిభావమును ఎదలో పల్లవింప జేసినాడు
భక్తిమార్గమున జనులను చేయిపట్టి నడిపినాడు

పండరి భజన : పండరినాధా పాండురంగ జైజై విఠల హరీ
బాలసాయి, స్నేహితులు
పాండురంగ పండరినాధా విఠల విఠల హరీ
జైజై విఠల జైజై విఠల పాండురంగ హరీ
విఠల విఠల జైజై విఠల పండరినాధా హరీ

చ. 1 : పండరి భజనలు చేయుచు వ్యాధిపారద్రోలెను
పర్తిప్రజల ప్రాణములను దయతో కాపాడెను
జీవహింస కూడదని బోధలెన్నొ చేసెను
కప్పలను పావురాలు చేసి మహిమను చూపెను ॥ఎవరమ్మ॥

చ. 2. : పూర్ణచంద్ర బింబములో తన మోమును చూపెను
బాలకృష్ణునిగ తోపున ఉయ్యాలలూగెను
వేణుగాన నిస్వనమును తీయగ వినిపించెను
మారుతి తన పదము పట్ట రాముడనని తెలిపెను ॥ఎవరమ్మ॥

Cont...5

ఈశ్వరమ్మ, కరణం సుబ్బమ్మ

ముత్తైదువులు

పల్లవి : పదునారు కళలలో పర్తినవతరించినావు
దివి నుండి భువికి దిగిన దైవము నీవా
నారాయణా సత్యనారాయణా! ॥పదు॥

చ. 1 : ఆడిన మాటను తప్పవు శ్రీరాముడివా
అమృతప్రేమ పంచినావు ఆనందబాలుడివా
మహిమ లెన్నొ చూపినావు మహదేవుడివా
అద్భుతాలు చేసినావు అసురవైరివా ॥పదు॥

చ. 2 : వేదసార మెరిగినావు శారదమాతవా
సిరులు కురియు నీ నగవులు శ్రీమహాలక్ష్మివా
సకల శుభములొసగెదవు శ్రీమంగళగౌరివా
విశ్వమెల్ల వినుతించే విశ్వవిభుడివా ॥పదు॥
నారాయణా సత్యనారాయణా!

సత్యసాయి

పల్లవి : సాధుజనులు యోగులు నను భక్తితొ ప్రార్ధించినారు.
ధరణిపైన ధర్మాన్ని నిలుప అవతరించినాను నేను
(అవతార ప్రకటన తలపించే సంగీతం)
పరమశివుని రూపమైన షిరిడిసాయిని
నా లీలలగనుడు మీరు ఇది నిజమని తెలియును.
మానస భజరే గురుచరణం దుస్తర భవసాగర తరణం
గురుమహారాజ్ గురు జైజై సాయినాథ్ సద్గురు జైజై
(భక్తులందరూ బాబా భజన గీతాన్ని అనుసరిస్తారు)

చ. 1. : అంత దూరముగ నిలచి ఆలోచించెదవేమి
ఇంతసేపు చూసినా గుర్తుపట్టలేదేమి
గోరీ! నీ దైవమును సాయిని నేను
రూపురేఖ మారినంత మరచితివా ఏమి?

Cont...6

| | | | |
|---|---|---|---|
| శారదాదేవి | చ. 2. | : | మన్నించుము నా స్వామీ! సాయినాధదేవా<br>గోరీ! అను నీ పిలుపును గుర్తుపట్టినాను స్వామి<br>నా సాయివి నీవే శంకలేదు నాకు ఇంక<br>నీ పదములు సేవింతును కడదాకా స్వామీ<br><br>సకలశక్తిమయుడవైన సాయిబాబ నీవని<br>విశ్వమెల్ల గ్రహియించును నీ సన్నిధి చేరును<br>నీ జీవితమే తమకు సందేశమ్మని తెలిసి<br>సేవచేసి తరియింతురు సత్యసాయి దేవదేవ |
| నర్తకీమణులు | పల్లవి | : | సర్వేశ్వరుడే సత్యసాయిగా అవతరించినాడు<br>మానవజాతిని మహోన్నతంగా తీర్చిదిద్దినాడు<br>సత్యం ధర్మం శాంతి ప్రేమల స్వర్ణయుగం స్థాపించాడు.<br>జై జై సాయిరాం! జై జై సాయిరాం! జై జై సాయిరాం ॥సర్వేశ్వరుడే॥ |
| | చ. 1. | : | మానస భజరే గురుచరణమమ్మని భక్తి బీజములు నాటాడు<br>ప్రేమరాజ్యమే రామరాజ్యమని ప్రేమజ్యోతి వెలిగించాడు.<br>సేవను మించిన సాధన లేదని శంఖారావం చేశాడు.<br>గ్రామసేవయేరామసేవని ఆచరించి చూపించాడు.<br>చల్లని ఒడిలో దీనులచేర్చి తల్లి ప్రేమ అందించాడు.<br>జై జై సాయిరాం! జై జై సాయిరాం! జై జై సాయిరాం ॥జై సాయిరాం॥ |
| | చ. 2. | : | వేదసంస్కృతికి జీవంపోసి ధర్మనిరతి బోధించాడు<br>యువశక్తిని నవశక్తిగ మలచి సన్మార్గంలో నడిపాడు.<br>ప్రేమసేవా తొణికిసలాడే అమరవైద్యమందించాడు.<br>మరుభూములలో దివిజగంగ ప్రవహింపజేసి కరుణించాడు<br>నా జీవితమే సందేశమ్మని విజయభేరి మ్రోగించాడు.<br>జై జై సాయిరాం! జై జై సాయిరాం! జై జై సాయిరాం ॥జై సాయిరాం॥ |
| నర్తకీమణులు | పల్లవి | : | యుగయుగమందున భక్తులబ్రోవగ<br>అవతరింతునని పలికావు<br>నీ పాదములను నమ్మినవారిని<br>ఆదరించి రక్షించావు<br>నీ వాగ్దానం మరువము |

Cont...7

నీ పాదములను విడువము
సత్యసాయి మాదేవదేవుడని
ముక్తకంఠమున నినదస్తాం
మా బ్రతుకులే నీ సందేశంగా
ఆదర్శంగా జీవిస్తాం
అంజలి ఘటించి సేవిస్తాం.

పల్లవి : మా స్వామి పాదాలు మహిమహితవేదాలు
సత్యధర్మశాంతి ప్రేమ సందేశాలు

చ. 1 : కమలాసనుడు పట్టి కడిగిన పాదాలు
శివుడు చిత్తములోన సేవించు పాదాలు
తలపైన శేషుడు దాల్చిన పాదాలు
ఇల నాల్గుచెరగల ఏలిన పాదాలు ॥మా స్వామి॥

చ. 2. : గుహుడు చేతను పట్టి కడిగిన పాదాలు
భరతుండు గద్దెపై భజియించు పాదాలు
రాతినాతిగ చేసి బ్రోచిన పాదాలు
ప్రేమనివాసాలు మా స్వామి పాదాలు ॥మా స్వామి॥

చ. 3. : మోదాలు కలిగించు మోహనపాదాలు
ఖేదాలు కరిగించు కేశవ పాదాలు
వాదాలు తొలగించు వామనపాదాలు
నాదాలు చిలికించు మా స్వామీపాదాలు

నర్తకీమణులు : ఆశలవలలో చిక్కాము నీవే దిక్కని కొలిచాము
నేనుండగ భయమెందుకు మీకని
అభయమిచ్చి రక్షించావు
దైవంగా మా మనసున కొలువై
సేదదీరవయ్యా మా మది ఉయలూగవయ్యా

పల్లవి : పాలకడలిశయనా శ్రీహరీ
పర్తిసాయి సత్యసాయి శ్రీహరీ
ఉయ్యాలలూగవయ్య శ్రీహరీ
ఉర్విజనుల బ్రోవవయ్య శ్రీహరీ ॥పాల॥

Cont...8

చ. 1. : హరిహరియని ప్రహ్లాదుడు వేడగా
నరహరివై బ్రోచినావు శ్రీహరీ
కరిరాజు మొరలిడ కాపాడగా
రయమున చనుదెంచినావు శ్రీహరీ
పర్తిపరంధాముడవై శ్రీహరీ
ప్రేమసుధను పంచినావు శ్రీహరీ ॥పాల॥

చ. 2. : రామా!
రామాయని ఆ శబరి పాడగా
ఆదరించి బ్రోచినావు శ్రీహరీ
కృష్ణా! కృష్ణా
కృష్ణాయని ద్రౌపది నిను వేడగా
పరుగున అరుదెంచినావు శ్రీహరీ
స్వర్ణసూర్యరథమునెక్కి శ్రీహరీ
ప్రేమప్రభలు నింపినావు శ్రీహరీ ॥పాల॥

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.